# 3. ఎక్కడి గొంగళి అక్కడనే

## 15 పంక్తుల సమాధాన ప్రశ్నలు

**1. పాత ఆఫీసరు పాత్రను విశ్లేషించండి.**

జ. పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టరుగా ఉన్న పాత ఆఫీసరు, నిర్మొహమాటంగా మాట్లాడేవాడు. ఈయన నిష్పక్షపాతబుద్ధి కలవాడు. అంతరాత్మ ప్రవర్తన పరిశుద్ధంగా ఉండాలన్నది ఈయన జీవితాశయము. ఎవరైనా అన్యాయాలు తలబెడితే, ఆ అన్యాయాలకు వారే బలవుతారు అన్నది ఈయన అభిప్రాయం.

ఈయన పై ఆఫీసరు చెప్పినట్లే చేసేవాడు. స్వతంత్రించి చేసేవాడు కాదు. అవసరం లేని సిబ్బందిని తీసివేయించాడు. తీసివేసిన ఉద్యోగులు నిరాహారదీక్ష చేయడం కంటే, మరోపని చూసుకోడం మంచిదని ఈయన సలహా ఇచ్చాడు. జీవనాధారం కోసం ఏ పనిచేసినా తప్పులేదని ఈయన అభిప్రాయం.

**జాలి గుండె కలవాడు :** ఈయన ఆఫీసులో ఉద్యోగులు మర్యాదకు అర్హత లేనివాళ్ళు ఈయన పర్సనల్ ప్యూను టక్కరి పనులు చేసేవాడు. ఈయన జాలి గుండెతో తన క్రింది ఉద్యోగులు తప్పుచేసినా, వారిని దెబ్బ కొట్టేవాడు కాదు. ఉద్యోగుల కడుపు కొడితే వాళ్ళ పెళ్ళాం పిల్లల ఉసురు తనకు తగులుతుందని అనుకొనేవాడు.

క్రింది ఉద్యోగులను దండించే ముందు, వారికి బాధ్యతలు తెలియజెప్పటం తన ధర్మం అని, ఈయన ఉద్దేశ్యం. మానవత్వానికి విరుద్ధంగా వ్యవహరించడం, సామ్యవాదానికి విరుద్ధం అనీ, ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అనీ ఈయన నమ్మకం.

ఈయన మంచితనాన్ని గమనించిన క్రింది ఉద్యోగులు ఆఫీసు గడియారాన్ని చెడగొట్టి ఆలస్యంగా ఆఫీసుకు వచ్చేవారు. పూర్వాచారం తప్ప అయితే దానిని వదలి వేయాలని ఈయన ఉద్దేశ్యం. ఈయన మంచివాడు. ఇతరుల దృష్టిలో మెత్తటి ఆఫీసరు. అందుకే ఈయనపై నేరాలు చెప్పి ఈయనను, కింది ఉద్యోగులు బదిలీ చేయించారు.

**2. "ఎక్కడి గొంగళి అక్కడనే" నాటికలో అవినీతి తీరుతెన్నులను రచయిత ఎలా వివరించాడు ?**

జ. ఈ నాటికలో పరిశ్రమలశాఖ డిప్యూటీ డైరెక్టరు ఆఫీసులో జరుగుతున్న అవినీతి తీరు తెన్నులను రచయిత వివరించాడు.

పై అధికారి క్యాంపులకు వెళ్ళినపుడు అక్కడి ఉద్యోగులు ఆఫీసులో ఉండే వస్తువులను పాడుచేసి, వాటిని ఇంటికి తీసుకుపోయేవారు. ఆఫీసు టైం తెలియకుండా ఆఫీసు గోడ గడియారాన్ని పాడుచేసేవారు. ఆఫీసులకు ఆలస్యంగా ఉద్యోగులు వచ్చేవారు. గడియారాన్ని 10.30 ని॥లకు ఆపు చేయించి, తాము ఆలస్యంగా ఆఫీసులకు వచ్చినా, సకాలంలోనే వచ్చామని, ఆఫీసరుతో వాదించేవారు. ఆఫీసరు లేని రోజుల్లో వారు ఇష్టం వచ్చినట్లు వచ్చేవారు. తామే ఇంటి దగ్గర వంట చేసుకోవలసి వచ్చిందనీ, అందుకే ఆలస్యంగా వచ్చామనీ, ఏవేవో సాకులు చెప్పేవారు. ఆఫీసులోని డైనమోను, గోడ గడియారాన్ని పంకాను, చెడగొట్టి, ఆఫీసరుతో చెప్పి రైటాఫ్ చేయించి, వాటిని వేలం పెట్టించారు. మంచి బల్లలు, కుర్చీలు ఇలాగే వారు పట్టుకువెళ్ళారు. వేలం నోటీసు ఆలస్యంగా పంపి, ఇతరులు వేలంలో పాల్గొనకుండా చూసి, తమలో తాము ఆ వస్తువులను సులభంగా వేలంలో దక్కించుకొనేవారు.

ఆఫీసులో వస్తువుల భాగాల్ని వీరే దొంగిలించేవారు. ఆ వస్తువుల్ని బాగుచేయించి అమ్మకొనేవారు.

ఇక ఆఫీసు పనిపై ప్రజలు వస్తే, వారి పని పూర్తి చేయడానికి వారి నుండి లంచాలు తీసుకొనేవారు. ప్రజలను పదిసార్లు తిప్పించుకొని, పని తొందరగా కావాలంటే, మరో పదిరూపాయలు లంచం కావాలనేవారు. ఉద్యోగులందరికీ టిఫిన్, కాఫీలు ఇప్పించమని పట్టు పట్టేవారు. ఆఫీసరు తాము చెప్పినమాట వినకపోతే, అతడిపై నేరాలు మోపి, ఆ ఆఫీసర్లను బదిలీ చేయించేవారు. మంచి ఆఫీసర్లపై దౌర్జన్యానికి కూడా ఈ ఉద్యోగస్తులు సిద్ధపడేవారు.

**3. కొత్త ఆఫీసరు ఆఫీసును సంస్కరించడానికి ఎన్నుకొన్న మార్గాన్ని వివరించండి.**

జ. కొత్త ఆఫీసరు తన ఆఫీసులో చెడిపోయిన వస్తువులను రైటాఫ్ చేయించడానికి రిపోర్టు తయారు చెయ్యమనీ డైనమో బాగుచేతకు రీ ఎస్టిమేషన్ ఆ రోజే పంపాలనీ గుమాస్తాకు చెప్పి, పని ఉన్నట్లు బయటకు వెళ్ళాడు.

ఆఫీసరు లేడు గదా అని, ఆఫీసులో ఉద్యోగులూ, ప్యూనూ కలసి, ఆఫీసులో వస్తువులను వేలంలో ఎవరు వేటిని దక్కించుకోవాలో తమలో తాము చర్చించు కున్నారు. తలో ఒక వస్తువునూ వారిలో వారు, వేలంలో చౌకగా దక్కించుకోవాలని నిర్ణయించుకున్నారు.

ఇంతలో కేశవయ్య అనే ఒక వ్యక్తి ఆ ఆఫీసులో పని ఉండి వచ్చాడు. కేశవయ్య పని చేయిస్తానని, అతని దగ్గర బాపనయ్య అనే ఉద్యోగి, అంతకు ముందే లంచం తీసుకున్నాడు. ఇంకా పనిపూర్తికాలేదని కేశవయ్య తిరుగుతున్నాడు. కేశవయ్యను మరో పది రూపాయలు ఇమ్మని బాపనయ్య తమ అందరికీ టిఫినూ, టీలూ ఇప్పించమని బంట్రోతూ, కేశవయ్యను పీక్కుతిన్నాడు.

ఆఫీసరు బయటకు వెళ్ళినట్లే వెళ్లి, తలుపు అవతల ఉద్యోగులకు కనిపించకుండా నిలబడి, ఉద్యోగుల మాటలను అన్నింటినీ టేప్‌రికార్డులో రికార్డు చేశాడు. షార్ట్ హేండ్ పేపరుపై తాను గమనించిన విషయాలను రికార్డు చేశాడు.

తరువాత కొత్త ఆఫీసర్ వస్తున్నట్లు టెలిగ్రాం ఇప్పించాడు. రౌండు సీలు లేని దొంగ ఆర్డరు ఆఫీసుకు పంపాడు. కొత్త ఆఫీసరు ఉదయమే వచ్చి, ఉద్యోగస్థుల మాటలను రికార్డు చేసిన టేప్‌రికార్డరును ఆన్ చేశాడు. ఉద్యోగస్థులు తమ మాటలను విని, తాము ఆఫీసరుకు దొరికి పోయామని కంగారు పడ్డారు. టేప్‌రికార్డరును ఆఫీసర్ దగ్గర నుండి వారు లాక్కోబోయారు. కొత్త ఆఫీసరు, ప్యూను చేయి పట్టుకున్నాడు.

ఇంతలో రాజారావు, హనుమంతరావు అనే పెద్ద మనుషులు, పాత ఆఫీసరూ, సరిగ్గా అదే సమయానికి ఆఫీసుకు వచ్చారు. లంచగొండి ఉద్యోగులు దొరికిపోయారు. ఈ విధంగా కొత్త ఆఫీసరు తన తెలివితో లంచగొండి ఉద్యోగులను పట్టుకున్నాడు.

## సందర్భ సహిత వాఖ్యలు

**1. అంతా చెప్పనిచ్చి సీతకు రాముడేం కావాలంటే**

జ. **కవి పరిచయం :** ఈ వాక్యం డా॥ అంతటి నరసింహంగారు రచించిన "ఎక్కడి గొంగళి అక్కడనే" అనే నాటికలోనిది.

**సందర్భం :** పరిశ్రమలశాఖ ఆఫీసులో పనిచేసే తాత్కాలిక ఉద్యోగులను కొందరిని, పై ఆఫీసు వారి ఉత్తర్వులపై ఆఫీసరు ఉద్యోగం నుండి తీసివేశాడు. హనుమంతరావు అనే కార్మిక నాయకుడు ఆ ఉద్యోగులకు తిరిగి ఉద్యోగాలు ఇమ్మని, ఆఫీసర్ని ఒత్తిడి చేశాడు. ఆఫీసరు వీలుకాదని ఎంతో నచ్చచెప్పాడు. తన చేతిలో ఏమీ లేదన్నాడు.

హనుమంతరావు మాత్రం దాని జవాబు ఆఫీసరు దగ్గరే ఉందని, ఆఫీసరుతో వాదించాడు. అప్పుడు తన దగ్గర ఏమీ లేదనీ, అంతా విని ఏమీ తెలియనట్లు మాట్లాడుతున్నావని, ఆఫీసరు హనుమంతరావుతో అన్న సందర్భంలోనిది.

**అర్థం :** అంతా చెప్పాక విని, సీతకు రాముడు ఏమవుతాడు అని అంటే.

**వ్యాఖ్య :** ఉద్యోగులను పనిలో నుండి తీసివేయడానికి గల కారణాలు అన్నీ ఆఫీసరు చెపితే విని, తిరిగి ఏమీ తెలియనట్లు అతడు వారికి ఉద్యోగాలు ఇమ్మని అడుగుతున్నాడు. అది రామకథ అంతా విని, సీతారాములు ఏమవుతారని అడిగినట్లుంది అని, ఆఫీసరు హనుమంతరావుతో పరిహాసంగా అన్నాడు.

✲✲✲

www.sakshieducation.com

# సంభాషణ రచనా నైపుణ్యం

**[XV] సంభాషణ రచనా నైపుణ్యం :**

1. కాలి దెబ్బలకు వైద్యం చేయించుకోడానికి వెళ్ళినపుడు వైద్యుడితో సంభాషణ. ( కబడ్డీ ఆడటం – దెబ్బతగలడం – నొప్పి – ఫస్ట్ ఎయిడ్ – మందులు – కాపడం – పథ్యం)

జ. **విద్యార్థి :** నమస్కారం డాక్టరు గారూ !

**డాక్టర్ :** నమస్తే శ్రీరామ్! ఎలా ఉన్నావు? ఏమిటి అలా కుంటుతున్నావు?

విద్యార్థి : సర్, నిన్న మా కాలేజీలో కబడ్డీ ఆడుతూంటే, కాలి బొటన వేలికి దెబ్బ తగిలింది.

**డాక్టర్ :** రక్తం ఏమైనా పోయిందా? ఫస్ట్ ఎయిడ్ ఏమైనా చేశారా!

**విద్యార్థి :** చాలా రక్తం పోయిందండి. బాగా నొప్పిగా ఉంది. దెబ్బ తగలగానే మా టీచరు శుభ్రంగా కడిగి పసుపు పెట్టి ఫస్ట్ ఎయిడ్ చేశారు.

**డాక్టర్ :** భేష్, పసుపు పెట్టి మీ టీచరు మంచి పని చేశారు. లేకపోతే ఇన్‌ఫెక్షన్ వచ్చేది.

**విద్యార్థి :** అవును డాక్టర్ గారూ! నా మోకాలు బాగా కమిలిపోయింది. మా అమ్మగారు కాలికి వేడినీళ్ళతో కాపడం కూడా పెట్టారు.

**డాక్టర్ :** మంచి పని జరిగింది. నీ దెబ్బని, ప్రతిపూటా డెట్టాల్ వేసి కడిగి, దూదితో కట్టు కట్టాలి. దెబ్బకు దుమ్ముతగులనీయకు. నేనిప్పుడు కట్టుకడతా.

**విద్యార్థి :** నొప్పి తగ్గడానికి మందు బిళ్ళలు ఏమైనా ఇవ్వండి సార్! చాలా నొప్పిగా ఉంది.

**డాక్టర్ :** సరే ఇస్తాను. కాని రెండు రోజులు మాత్రమే వాటిని వేసుకో. నొప్పి బిళ్ళలు ఎక్కువగా వాడకు.

**విద్యార్థి :** సరే నండీ! పథ్యం చెయ్యమంటారా?

**డాక్టర్ :** పథ్యం ఏమీ అవసరం లేదు. బలమైన ఆహారం తీసుకో.

**విద్యార్థి :** సర్ మళ్ళీ ఎప్పుడు రమ్మంటారు?

**డాక్టర్ :** అవసరం ఉండదు. రెండు మూడు రోజుల్లో గాయం తగ్గకపోతే మాత్రం తప్పకుండా రా.

**విద్యార్థి :** అట్లాగే సర్ వస్తానండి. నమస్తే,

2. ఆదాయ పత్రం జారీ కొరకు విజ్ఞాపన చెయ్యడానికి వెళ్ళినపుడు అధికారితో సంభాషణ. (ఆదాయ పత్రం – దరఖాస్తు – జతపరచడం – తహశీల్దార్ – గ్రామాధికారి – ఉపకారవేతనం)

**విద్యార్థి :** తహశీల్లారుగారూ! నమస్కారమండీ! నా పేరు చైతన్య.

**అధికారి :** చెప్పు బాబూ, ఏ పని మీద వచ్చావు?

**విద్యార్థి :** సర్, ఆదాయ ధృవీకరణ పత్రం కావాలండి. కాలేజీలో ఉపకార వేతనానికి దరఖాస్తు చేసుకోవాలి.

| | |
|---|---|
| **అధికారి :** | దరఖాస్తు తెచ్చావా? మీ గ్రామాధికారి, ఆర్.ఐ. దానిపై సంతకం చేశారా ? |
| **విద్యార్థి :** | చేశారు సర్, రెండు రోజుల్లో మీరు ఇచ్చే ఆదాయపత్రాన్ని జతచేసి, ఉపకార వేతనానికి దరఖాస్తు చేసుకోవాలండి. |
| **అధికారి :** | సరే. వివరాలు అన్నీ సరిగ్గా ఉంటే, తొందరగానే ఇస్తాను. ఉపకార వేతనం గత సంవత్సరం నీకు వచ్చిందా? |
| **విద్యార్థి :** | వచ్చింది సార్, దానితో పుస్తకాలు, రెండు జతల దుస్తులూ కొన్నాను. |
| **అధికారి :** | మంచిది, నేను కూడా ఉపకారవేతనం సాయంతోనే, ఎమ్.ఎ వరకు చదివాను. |
| **విద్యార్థి :** | అలాగా సర్, నా ఆదాయ పత్రం ఎప్పుడు ఇస్తారు సర్! |
| **అధికారి :** | రేపు వచ్చి పట్టుకెళ్ళు. |
| **విద్యార్థి :** | ధన్యవాదాలు సర్. నమస్కారం. |

✡✡✡

www.sakshieducation.com